యాదగిరిగుట్టలో భక్తుల సందడి

ఆలయంలో గుట్టలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 21 : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు కావడంతో స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, లక్ష్మీపుష్కరిణి, తిరుమాఢ వీధులు, క్యూ కాంప్లెక్స్, కల్యాణకట్ట భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి ధర్మ దర్శనానికి గంట, వీవీఐపీ దర్శనానికి 2 గంటల సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు. సుమారు ... వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతును చేపట్టారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. ... .ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

రోడ్‌షోతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 21 : భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ రోడ్‌షో గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం నిర్వహించిన రోడ్‌షోలో మండలంలోని 23 గ్రామాల నుంచి బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలుపడం హర్షణీయమన్నారు. రోడ్ షోలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో బీఆర్ఎస్ గెలుపు కోసం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య, జిల్లా నాయకులు ఇంద్రారెడ్డి, భిక్షపతి, నాయకులు దశరథగౌడ్, కోరె వెంకన్న, సత్తయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, మల్లికార్జున్, నాగరాజు, సతీశ్ పాల్గొన్నారు.

ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

- సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్

కనుముక్కుల గ్రామంలో మాట్లాడుతున్న సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 21 : మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించి ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని కనుముక్కుల, జూలూరు, పెద్దగూడెం, పిలాయిపల్లి గ్రామాల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ కింద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ కాలుష్యాన్ని అరికట్టి గోదావరి జలాలను ప్రత్యామ్నాయంగా అందించాలన్నారు. అనంతరం జిబ్లక్‌పల్లిలో ఇటీవల మృతిచెందిన గురుకుల విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించారు.

వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జగదీశ్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, పార్టీ నాయకులు లింగారెడ్డి, అంజిరెడ్డి, రామచంద్రారెడ్డి, విష్ణు, మధు, జంగయ్య, కృష్ణారెడ్డి, సుజాత పాల్గొన్నారు.

ఏ గ్రేడ్‌గా ధాన్యం కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్‌కు వినతి

జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 21 : మూసీ పరీవాహక ప్రాంతంలో పండించిన వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గా పరిగణించి కొనుగోలు చేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవ రెడ్డి, నాయకులు మేకల సంజీవరెడ్డి, కాసుల అంజయ్య ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని చోట ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలులో మోసాలు జరుగకుండా చూడాలన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. తూకంలో మోసం జరుగకుండా, ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గా కొనుగోలు చేసేలా చూస్తామన్నారు.

కాంగ్రెస్ భువనగిరి సభ తుస్..

- అట్టర్‌ప్లాఫ్ అయిన సీఎం కార్నర్ షో
- లక్ష మంది అన్నారు.. 10వేలు కూడా రాలే
- జనం లేరని తెలుసుకుని ఆలస్యంగా వచ్చిన రేవంత్‌రెడ్డి
- ఆద్యంతం జోష్ లేకుండా చప్పగా సాగిన సభ
- నిరాశతో వెనుదిరిగిన హస్తం పార్టీ శ్రేణులు

భువనగిరిలో జనం లేక వెలవెలబోయిన సీఎం రోడ్‌షో

యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) : 'అంతన్నాడింతన్నాడే గంగరాజు' అన్న చందంగా కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ సభ తుస్ అయ్యింది. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరైన కార్నర్ షో అట్టర్ ప్లాఫ్ అయ్యింది. లక్ష మంది హస్తం శ్రేణులు హాజరవుతారని డాంబీకాలు పలికిన నేతలకు షాక్ తగిలింది. పట్టుమని పది వేల మంది కూడా హాజరు కాలేదు. సభ సైతం ఆద్యంతం చప్పగా కొనసాగిందని, హస్తం శ్రేణులు నిరాశగా వెనుదిరిగి వెళ్లిపోయారు. కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్‌కు సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఏడు నియోజకర్గాల నుంచి జనాన్ని రప్పించే ప్రయత్నం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి సుమారు 15వేల మంది చొప్పున సమీకరిస్తున్నామని బహిరంగంగా గొప్పలు చెప్పుకొన్నారు. లక్ష మందికి పైగానే తరలివస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రచారం చేసుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. సీన్ కట్ చేస్తే కార్నర్ షో జనం లేక వెలవెల పోయినంత పనైంది. సాయంత్రం నాలుగు గంటల వరకు కనీసం 5వేల మంది కూడా రాలేదు. అయితే మొదట హెలికాప్టర్‌లో సీఎం వస్తారని షెడ్యూల్ ఇచ్చారు. భువనగిరిలో జనం లేకపోవడంతో రేవంత్‌రెడ్డి.. హైదరాబాద్‌లోనే వెయిట్ చేసినట్లు తెలిసింది. దీంతో చేసేదేంలేక స్థానికంగా కొంతమందితోపాటు బీహార్ కూలీలను రప్పించారు. ఒక్కొక్కరికి రూ.500 ఇచ్చిన తరలించినట్లు తెలిసింది. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గం ద్వారా భువనగిరికి చేరుకున్నారు. అయితే ముందస్తు షెడ్యూల్ ప్రకారం డాల్ఫిన్ హోటల్ నుంచి వినాయక చౌరాస్తా వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించాలి. కానీ.. జనం లేకపోవడంతో వినాయక చౌరస్తాకు అతి దగ్గరలో ఉన్న జగదేవ్‌పూర్ చౌరస్తా నుంచి ర్యాలీగా చేరుకున్నారు. జనసమీకరణలో అభ్యర్థితోపాటు స్థానిక ఎమ్మెల్యేలు ఫెయిల్ అయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కనిపించని రేవంత్‌రెడ్డి ఎఫెక్ట్

భువనగిరి సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభావం పెద్దగా కనిపించలేదు. సీఎంతోపాటు ఇతర నేతల ప్రసంగాలు చప్పగా సాగాయి. కార్నర్ షోలో ఎక్కడా జోష్ కనిపించలేదు. రేవంత్‌రెడ్డి మధ్య మధ్యలో జనంలో ఉత్సాహం నింపే ప్రయత్నం చేసినా వారి నుంచి పెద్దగా స్పందన రాలేదు. ఆరు గ్యారెంటీలు, పథకాలపై అడిగినా సభికులు పట్టించుకోలేదు. అవునా.. వాస్తవం కాదా.. నిజామా కాదా..? అని ప్రశ్నించినప్పుడు ఏ ఒక్కరూ చప్పుడు చేయలేదు. ఇక రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో జనం మధ్యలోనే జారుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు నిలువరించే ప్రయత్నం చేశారు. ఇక సభ ఆసాంతం రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ వాళ్లకు వాళ్లు పొగుడుకోవడానికే సరిపోయిందనే అభిప్రాయం వ్యక్తమైంది. మరోవైపు కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులు చేసిన అత్యుత్సాహంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేశారు.

భువనగిరి బస్టాండ్‌లో కార్ల పార్కింగ్

- ప్రయాణికులకు ఇబ్బందులు

భువనగిరి బస్టాండ్‌లో పార్కింగ్ చేసిన కాంగ్రెస్ మీటింగ్‌కు వచ్చిన వాహనాలు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 21 : భువనగిరి పట్టణంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ రోడ్‌షోకు వచ్చిన వాహనాలను స్థానిక బస్టాండ్‌లో పార్కింగ్ చేశారు. దాంతో బస్సుల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. దాంతోపాటు భువనగిరి పెద్ద చెరువు కట్ట నుంచి బైపాస్ మీదుగా బస్సులను దారి మళ్లించారు. ఈ క్రమంలో బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు ఆటోలను ఆశ్రయించాల్సి వచ్చింది. రోడ్‌షో జరిగేంత వరకు సుమారు 3 గంటలు బస్టాండ్‌లోనే వేచిఉన్నారు. రోడ్‌షోతో ఇబ్బందులు తలెత్తాయని, వేసవిలో ఎండకు తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని ప్రయాణికులు పేర్కొన్నారు.

ఆర్థిక స్వావలంబన.. మహిళలకు ఉపాధి కల్పన

నిర్మాణ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణతో వివిధ వృత్తుల్లో ఉద్యోగాలు

శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలతో నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) : మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ విజయాల బాటలో పయనిస్తున్నారు. గృహిణిగా బాధ్యతను నిర్వర్తిస్తూనే పలు వ్యాపారాలు, వృత్తులు, ఉద్యోగాలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. చిన్న తరహా, కుటీర పరిశ్రమలు స్థాపించి స్వయం ఉపాధి పొందడమే కాకుండా.. ఇతరులకూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. అందులో భాగంగానే మహిళలను మరింత ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్మాణ్ సంస్థ ఉచితంగా శిక్షణ అందించి బాసటగా నిలుస్తున్నది. శిక్షణ పూర్తయ్యాక వారి వ్యాపారానికి అవసరమయ్యే సామగ్రిని సైతం ఉచితంగా అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నది. ఇప్పటికే వందలాది మందికి డిజైనింగ్ నుంచి బ్యూటీ రంగాల వరకు శిక్షణ ఇచ్చి వారిని ఎంట్రప్రెన్యూర్స్‌గా తీర్చిదిద్దింది. మరోసారి నిర్మాణ్ సంస్థ పలు విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి సిద్ధమైంది.

ఉచితంగా శిక్షణ..!

బ్యూటీ కోర్సులో ప్రావీణ్యం సంపాదించాలనుకునేవారు, టైలరింగ్‌లో ప్రొఫెషనల్‌గా ఎదగాలనుకునే వారు, డిజైనింగ్‌పై అవగాహన పెంచుకోవాలనుకునే వారు, కంప్యూటర్ కోర్సులు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారు ఒక్క రూపాయి ఖర్చులేకుండా అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్‌తో నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ ఉచితంగా అందించే శిక్షణను వినియోగించుకోవచ్చు. మూడు నెలల పాటు అందించనున్న ఈ శిక్షణలో బ్యుటీషియన్, మెహందీ, పెడిక్యూ, ఫేషియల్, క్లీన్ అప్, టైలరింగ్, స్ట్రిచ్చింగ్, ఆధునిక మోడల్స్‌లో డ్రెస్సులు, ఎంబ్రాయిడరీ, మగ్గం తదితర అంశాలపై శిక్షణ ఉంటుంది. 18 నుంచి 40 ఏండ్లలోపు మహిళలకు అవకాశం ఇస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు 7901272826, 6309987154, 9603939036, 8801549308 నంబర్లకు ఫోన్ చేసి తమ వివరాలు అందించాలని కోరారు.

బీఆర్ఎస్ రాజాపేట మండలాధ్యక్షుడిగా రాంరెడ్డి

రాంరెడ్డి

రాజాపేట, ఏప్రిల్ 21 : మండలంలోని జాల గ్రామానికి చెందిన మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ పార్టీ మండల బాధ్యతలు అప్పగించిన సునీతకు, బీఆర్ఎస్ మండల నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

ట్రాక్టర్ పైనుంచి పడి మహిళ మృతి

రామన్నపేట, ఏప్రిల్ 21 : మండలంలోని కొమ్మాయిగూడెంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుంచి పడి మహిళ మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తండ స్వామి లారీ డ్రైవర్‌గా, అతని భార్య అంజమ్మ (38) కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం అంజమ్మ ట్రాక్టర్‌లోకి కోళ్ల ఎరువు ఎత్తడానికి పనికి వెళ్లింది. ఎరువు ఎత్తుకొని ఊర్లోకి వస్తుండగా అదుపు తప్పి అంజమ్మ ట్రాక్టర్ పైనుంచి కిందపడింది. వెనుక టైరు ఆమె పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అంజమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

వస్త్ర ప్రదర్శన ప్రారంభం

వెంగళరావునగర్, ఏప్రిల్ 21 : క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గుజరాత్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శనలో చీరలు అమితంగా ఆకట్టుకుంటున్నాయని మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత పూజిత వినయ్ అన్నారు. శ్రీనగర్ కాలనీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శనను పూజిత వినయ్ ప్రారంభించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సునీత

కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి

- భువనగిరిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సునీత

గుండాల, ఏప్రిల్ 21 : కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, వాటిని తక్షణమే అమలు చేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజలు నానా ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారన్నారు. మోసపూరిత, సాధ్యం కాని హామీలు ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. రైతుబంధు పూర్తి స్థాయిలో ఇవ్వలేదని, రుణమాఫీ ముచ్చటే లేదని, వడ్లకు రూ.500 బోనస్‌పై మాట మార్చారని అన్నారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులు చెక్కుల కోసం ఎదురు చూస్తున్నారని, ఇప్పటికీ ఒక్క చెక్కు ఇవ్వకపోగా, తులం బంగారం ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. సర్వేలన్నీ బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని, భువనగిరిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి మల్లేశ్ కార్నర్ మీటింగ్ ఉన్నదని, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్‌బాబు, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎండీ. ఖలీల్, ఎంపీటీసీ బొంగు శ్రీశైలం, నాయకులు రామకృష్ణారెడ్డి, పాండరి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అనే థీమ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

మణికొండ, ఏప్రిల్ 21 : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ధృవంశ్ సంస్థ సభ్యులు వెల్లడించారు. నెక్నాంపూర్, ముమ్మీచెరువు, బర్ల కుంటలో ప్లానెట్ వెర్సెస్ ప్లాస్టిక్ అనే థీమ్‌తో ప్రపంచ భూమి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాలు, బాటిల్స్, కవర్లు మొత్తం 850 కిలోల చెత్తను సేకరించారు. ఈ క్లీనింగ్‌లో కళాశాల విద్యార్థులు, కార్పొరేట్ సంఘాలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొని వ్యర్థాలను తొలగించారు.

బీఫార్మసీ పరీక్షా ఫలితాల
రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 21 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఫార్మసీ పరీక్షల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బీఫార్మసీ (సీబీసీఎస్), బీఫార్మసీ (నాన్ సీబీసీఎస్), బీఫార్మసీ (పీసీఐ) వన్‌టైం చాన్స్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కుల మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 25వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 27వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 25వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, రెండో సెమిస్టర్ మేకప్ పరీక్షా ఫీజును ఈ నెల 30వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో వచ్చే నెల 2వ తేదీలోగా చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎర్లీబర్డ్‌కు స్పందన కరువు

- లక్ష్యం రూ.800కోట్లు.. వసూలైంది రూ.356 కోట్లు
- మరో 9 రోజుల్లో నిర్ధేశిత టార్గెట్ అధిగమించడం కష్టమే

సిటీబ్యూరో, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) :ముందుస్తుగా ఆస్తిపన్ను చెల్లిస్తూ 5 శాతం రాయితీ పొందాలన్న జీహెచ్ఎంసీ పిలుపునకు వినియోగదారులు పెద్దగా స్పందించడంలేదు. ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు జీహెచ్ఎంసీ 'ఎర్లీబర్డ్' స్కీంను ప్రవేశపెట్టింది. 30 సర్కిళ్ల పరిధిలో రూ. 800కోట్ల మేర వసూళ్లను రాబట్టాలని లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నది. అయితే గడిచిన 21 రోజుల వ్యవధిలో కేవలం రూ.356 కోట్ల మేర మాత్రమే ఎర్లీబర్డ్ కింద ఆదాయాన్ని సమకూర్చుకున్నది. మరో 9 రోజుల్లో నిర్ధేశిత లక్ష్యాన్ని చేరడం కష్టసాధ్యంగానే మారింది. దీనికి కారణం కమిషనర్ మొదలు ఉన్నతాధికారుల వరకు పార్లమెంట్ ఎన్నికల విధుల్లో ఉండడం.. క్షేత్రస్థాయిలో ఉండే అధికారులపై పర్యవేక్షణ లేకపోవడం, ఎర్లీబర్డ్ స్కీంపై ప్రజలకు అవగాహన కల్పించకపోవమేనని అంటున్నారు. ముఖ్యంగా రూ.కోట్లలో ఆస్తిపన్ను బకాయి ఉన్న వారికి తరచూ ఎర్లీబర్డ్ స్కీం సద్వినియోగంపై ఎస్ఎంఎస్‌లు చేర్చేవారు. కానీ ఈ సారి అవగాహన కల్పనలో అధికారులు ఫెయిల్ అయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అన్ని జోన్ల కంటే ఖైరతాబాద్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి జోన్ల నుంచి ఎర్లీబర్డ్ స్కీంకు ఆశించిన స్పందన రాలేదని సమాచారం.

దేశాన్ని పరిరక్షించాల్సిన
బాధ్యత కవులు, గాయకులదే

చిక్కడపల్లి, ఏప్రిల్ 21:రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కవులు, గాయకులపై ఉన్నదని పలువురు వక్తలు పేర్కొన్నారు. సెక్యూలర్ రైటర్స్ ఫోరం (సమూహ) ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కవి గాయ సమూహ గానం పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుప్రసిద్ధ సాహితీవేత్త కె.శివారెడ్డి మాట్లాడుతూ కవులు, కళాకారులు ప్రజాస్వామిక లౌకిక రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం తమ కలం, గళం ఎత్తాలన్నారు. ఈ సమూహం ఇప్పటి పరిస్థితులకు ఎంతో అవసరమని అన్నారు. స్కైబాబా సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కవులు, గాయకులు, సాహితీవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని కవితలు, పాటలను వినిపించారు. సమావేశంలో ప్రముఖ పాత్రికేయుడు కె.శ్రీనివాస్, పసునూరి రవీందర్, ప్రముఖ కవి యాకుబ్, జయరాజ్, రూపా రుక్మిణి, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, వజ్జల శివకుమార్, మోహన్ కృష్ణ, మెరిసి మార్గరేట్, వద్దరాజు ప్రవీణ్‌కుమార్, పగడాల నాగేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సాహితీవేత్త శివారెడ్డి

మద్యం మత్తులో వీరంగం

- హెచ్‌సీయూ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 21(నమస్తే తెలంగాణ) : సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన ఘర్షణపై పూర్తిస్థాయి విచారణ జరిపి దాడిచేసిన ఏబీవీపీ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు శివదుర్గారావు, హెచ్‌సీయూ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అతీక్, యూనిట్ కార్యదర్శి కృపా జార్జ్, దాడిలో గాయపడిన విద్యార్థులు మెహిత్, ఆషిక, ఖాయినీ, ఫైజల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 13వ తేదీ ఎకానామిక్స్ డిపార్ట్‌మెంట్స్ ఫేర్వెల్ పార్టీ జరుగుతున్న సందర్భంలో ఏబీవీపీకి చెందిన వారు మద్యం మత్తులో అల్లరి చేస్తూ పాటల విషయంలో గొడవ చేస్తుంటే విద్యార్థులు అడ్డుకున్నారన్నారు. దీంతో కోపం పెంచుకున్న ఏబీవీపీ విద్యార్థులు 17వ తేదీన మైనారిటీ వర్గానికి చెంద